19

# అబ్రాహాము అడుగుజాడలను వెంబడించుట (4:17బి-25)

"అబ్రాహాము దేవుని నమ్మెను, అది అతనికి నీతిగా ఎంచబడెను" అని రోమా 4లో మనం చెప్పబడ్డాం (3 వచనం). "అబ్రాహామునకు కలిగిన విశ్వాసము యొక్క అడుగు జాడలనుబట్టి నడుచుకొనవలెనని" మనం సవాలు చేయబడ్డాం (12 వచనం).[1] నేను ఈ మాటలు చదువుచుండగా, ఒక చిన్న బాలుడు తన తండ్రిని వెంబడించడాన్ని గూర్చి, ఆలోచించడాన్ని గూర్చి ఆలోచిస్తున్నాను. తన బుల్లి బుల్లి పాదాలు చాపి తన తండ్రి అడుగులలో వేయ ప్రయత్నించే చిన్నారిని (తిలకిస్తున్నా). Dan Lovejoy అనే మా అల్లుడి తొలి "Father's Day"[2] ఇటీవల వచ్చింది. దానికి నా కుమార్తె Angi ఒక కార్డు అతనికొరకు చేయించింది. అందులో Dan యొక్క పెద్ద షూ వెనుక వారి కుమారుడైన ఏలీయా యొక్క చిన్న షూ (బూటు) చిత్రింపబడింది. ఈ పటం క్రింద "నేను మీ అడుగుజాడల్లో నడుస్తున్నాను, డాడి" అనే వ్రాత ఉంది. "అది బహు రమ్యంగాను - ముద్దుగాను ఉంది" అని Dan స్పందించాడు.

"అబ్రాహాము యొక్క విశ్వాసపు అడుగుజాడల్లో నడవడమంటే" అర్థమేమి? రోమా 4 యొక్క చివరి భాగంలో, అబ్రాహాము విశ్వాసం యొక్క స్వభావాన్ని పౌలు చర్చించాడు. "తన రచనలో ఎక్కడే లేనట్టుగా పౌలు విశ్వాసం యొక్క నిర్వచనాన్ని ముందు పెట్టాడు.[3] అతని నిర్వచనం కేవలం భావనలో మాత్రమే ఉండిందిగాను, ప్రయోగానుభవము లేనిదిగాను కాక, విశ్వాసము యొక్క శీలాన్ని బయలుపరచేదిగా అబ్రాహాము ప్రత్యుత్తరపు వర్ణనయైయుంది"[4] అని Richard Batey రాశాడు. అబ్రాహాము విశ్వాసాన్ని గూర్చి పౌలు ఏమి చెప్పాడో దానిని మనం ఈ పాఠంలో చదువుదాం. మనమలా చేస్తుండగా, నీవు నేను కలిగియుండవలసిన విశ్వాసము ఈలాటిదేయని మనస్సులో ఉంచుకుందాం.

## అబ్రాహాము యొక్క విశ్వాసం (4:17బి-22)

### వ్యక్తియగు దేవునియందు విశ్వాసం (17బి వచనం)

మొట్ట మొదటిగా, వ్యక్తియైన దేవునియందు అబ్రాహాము నమ్మికయుంచాడన్న విషయాన్ని మనం గమనించాలి. మన మూల వాక్యం వచనం 17 చివరి భాగంనుండి

ఆరంభమౌతుంది. ఇది వాక్యంలో మధ్య భాగం – గనుక మనం వెనుకకు వెళ్లి వాక్యారంభంనుండి చూద్దాం:

> ఈ హేతువుచేతను [అబ్రాహామును అతని సంతతియు లోకమునకు వారసులగుదురను వాగ్దానం] యావత్సంతతికి, అనగా ... అబ్రాహామునకున్నట్టి విశ్వాసముగలవారికి కూడ దృఢము కావలెనని, కృప ననుసరించునదై యుండునట్లు, అది విశ్వాస మూలమైనదాయెను (16 వచనం).

16వ వచనంలో ఉన్న చివరి ప్రతిపాదనను లేఖనానుసారంగా పౌలు స్థిరపరచిన మీదట (17ఎ వచనం చూడు), ఈ పాఠం కొరకైన మూల వాక్యం యొక్క తొలి మాటలను అతడు చేర్చాడు. "తాను విశ్వసించిన దేవునియెదుట ... అతడు మనకందరికి తండ్రియైయున్నాడు" (17బి వచనం). "దేవుడు" అనే మాట క్రింద గీత గీయ్యి; అబ్రాహాము దేవుని నమ్మాడు.

దేవుని గూర్చి అబ్రాహాము నమ్మిన రెండు సత్యాలను ఈ లేఖన భాగము ప్రత్యేకించి చూపుతోంది: "మృతులను సజీవులనుగా చేయువాడును,[5] లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడునైన దేవుడు" (17సి, డి వచనం). సందర్భంలో, "మృతులను సజీవులనుగా చేయువాడు" (17సి వచనం) అనేది అబ్రాహాము శారాల మృత తుల్యమగు దేహాలకు సంబంధించినది (19 వచనం); దేవుడు వారి దేహాలను "సజీవం చేసి" కుమారుడు కలిగేలా శక్తిని ప్రసాదించాడు. అబ్రాహాము జీవితంలో తన కుమారుడైన ఇస్సాకును బలిగా సమర్పించమని కోరిన తరువాత సంఘటనలో కూడ యిది సూచింపబడవచ్చు (ఆదికాండము 22). "అబ్రాహాము, మృతులను సహితము లేపుటకు దేవుడు శక్తిమంతుడని యెంచినందున" అతడు ఆ పరీక్షను నెగ్గినట్టు హెబ్రీ పత్రిక రచయిత అన్నాడు (హెబ్రీయులకు 11:19ఎ). "మృతులను సహితము లేపుట" అనే మాటలు ఈ అధ్యాయపు చివరి మాటలయందు కూడ ఎదురు చూడబడింది. అది క్రీస్తు మృతులలోనుండి లేపబడడాన్ని గూర్చి మాట్లాడుతుంది (రోమా 4:25).


బహు విశేషమైన సంగతి ఏమంటే – దేవుడు మృతులను సహితము లేపగలవాడని అబ్రాహాము నమ్మగలిగాడు. దేవుడు అబ్రాహాముకు ప్రత్యక్షమయ్యాడు; అది తప్ప అబ్రాహాము యింకా ఏ అద్భుతాన్ని చూచినవాడు కాడు. మృతులలోనుండి లేపబడిన ఏ సంఘటనయు అబ్రాహాము నిశ్చయంగా చూచియుండలేదనే చెప్పాలి. కానప్పటికిని, దేవుడు దేవుడని – దేవుడు కావాలనుకుంటే, మృతులను సహితము బ్రతికించగలడని అబ్రాహాము నమ్మాడు!

మరల, అబ్రాహాము "లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడైన" దేవునియందు నమ్మిక యుంచాడు (17డి వచనం). ఇది ఆదికాండం 1ని సూచించునదైయుండవచ్చు. అంతకు ముందు లేని లోకాన్ని ఉనికిలోనికి అక్కడ పిలిచాడు. సందర్భంలో, అబ్రాహాముకు యివ్వబడిన వాగ్దానాలను గూర్చి యిది మాట్లాడుతూ ఉండవచ్చు. అబ్రాహాము కుమారుడైన ఇస్సాకు అప్పటికి ఉనికిలో లేడు, అయితే దేవుడతని ఉనికిలోనికి పిలిచాడు. "ఒక గొప్ప జనము" (ఇశ్రాయేలు) అప్పటికి యింకా ఉనికిలో లేదు. లేనిది పిలువబడింది


(ఆదికాండము 12:2; 46:3). అబ్రాహాముకు ఆత్మసంబంధమైన సంతానమైన క్రైస్తవులను క్రీస్తు ద్వారా ఉనికిలోనికి పిలిచినవాడైయున్నట్టు సూచింపబడ్డాడు (గలతీయులకు 3:29).

ఇక్కడ పాయింటు ఏమంటే, అబ్రాహాముకు సంబంధించినంతమట్టుకు, ఏదైనా దేవుడు చెప్పినట్టయితే, అది జరిగినట్టే లెక్క. ఏదైనా జరుగబోతుందని దేవుడు చెప్పినట్టయితే, అది జరుగుతుంది, *అంతే* – యికను ప్రశ్న ఉండదు.


అబ్రాహాము విశ్వాసము తనయందు కాదు, కాని *దేవునియందే*. అబ్రాహాము విశ్వాసము తన *విశ్వాసమునందును* కాదు, గాని తన దేవునియందే. మనలో కొందరు ఎంతగా పనిలో పడిపోతారంటే, మనం జాగ్రత్తగా ఉండకపోతే, మన విశ్వాసము యొక్క బలమే మనకు బహు ప్రాముఖ్యమైయున్నట్టు తలంచుతాం. విశ్వాసము "బలహీనమై" (19 వచనం) లేక "బలమైనదై" (20 వచనం), ఎదుగనవసరం గలదై ఉండవచ్చు (20 వచనం చూడు).[6] ఏలాగున్నా, నీతిమంతులుగా తీర్చబడడానికి సంబంధించి, మన విశ్వాసపు పరిమాణము స్వభావము మన విశ్వాసం ఎక్కడ నిలుపుతున్నామో దానియంత ప్రాముఖ్యమైనవి కావు. ఒక ఉదాహరణ నేను చెప్పేదాన్ని గ్రహించేలా సహాయపడుతుంది.



ఒక లోతైనదియు విశాలమైనదియునైన గొయ్యిని నీవు దాటవలసి వచ్చిందని ఊహించు. దాన్ని దాటడానికి మూడు విధానాలున్నాయని అనుకుందాం. దాన్ని ఎగిరి దూకడానికి నీవు ప్రయత్నించవచ్చు; తనయందు తనకున్న విశ్వాసాన్ని అది ఉదహరించ గలదు. (ఒకవైపు కొనమీద నిలిచి దూకి గోతిలో పడిపోయాడు!) రెండో విధానం ఒక త్రాడును బిగువుగా కట్టి, ఆ త్రాడుమీద దాటిపోవడం. ఈ విధానం తన విశ్వాసాన్ని రెండింటిమీద నిలపడమైయుంటుంది: మొదట త్రాడు నీ బరువును మోయగలదనే విశ్వాసం, దానితోపాటు తనయందు తనకు నమ్మిక – క్షేమంగా తాను అద్దరికి వెళ్లగలనేది.



మూడవ విధానం ఆ అగాధం మీదుగా వంతెన. నీవు ఆ వంతెన మీద వెళ్లేటప్పుడు, ఆ వంతెన నిన్ను మోయగలదని దానిమీద నమ్మకం. నిన్ను నిలిపేది నీ విశ్వాసం కాదు, వంతెన. నమ్మకంగానైనా నీవు దాటవచ్చు, లేక పిరికితనంతోనే దాటవచ్చు. ఏ విధంగానైనా, నీ విశ్వాసం యొక్క పరిమాణంగాని దాని స్వభావం గాని నిన్ను మోయడంలేదు, వంతెనయే.



నేను నొక్కి చెప్పదలచుకున్నదేమంటే, అబ్రాహాము విశ్వాసము తనయందు కాదు. అది అతని విశ్వాసమందును కాదు. (అబ్రాహాము విశ్వాసం పరిపూర్ణతకు దూరంగా ఉంది, అది మనం చూడబోతాం.) అయితే అబ్రాహాము విశ్వాసము దేవునియందున్నది (17బి వచనం). ఆలాగే, మన విశ్వాసము దేవునిపై కేంద్రీకరించబడాలి. ఆత్మసంబంధంగా మనం మృతులై యున్నప్పటికిని, ఆయన జీవము

ప్రసాదించగలడు (ఎఫెసీయులకు 2:5). ఒక రోజున ఆయన మన మృత దేహాలకు నూతన జీవాన్ని ప్రసాదించగలడు. పైగా, ఆయన మనవైపు చూచి, మన జీవితాల్లో దాగియున్న శక్తిని ఆయన తిలకించి, మనం పాపులమైయున్నప్పుడు సహా, "లేనిదానిని ఉన్నట్టుగా పిలువగలడు."

**విశ్వాసము దేవుని శక్తియందు (18, 19 వచనాలు)**

అబ్రాహాము విశ్వాసము దేవునిమీద నిలుపబడియున్నందున, " 'నీ సంతానము ఈలాగు ఉండునని' చెప్పినదానిని బట్టి తాననేక జనములకు తండ్రియగునట్లు, నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అతడు నిరీక్షణ కలిగి నమ్మెను" (రోమా 4:18). ఈ వచనమంతటిని మనం ఏకంగా చూడకముందు, "నిరీక్షణకు విరోధంగా నిరీక్షించెను" అనే ప్రయోగం వద్ద కొద్ది క్షణాలు గడుపుదాం (18ఎ వచనం).

రోమా పత్రికలో "నిరీక్షణ" అనే పదాన్ని తొలిసారిగా ఎదుర్కొంటున్నాం, అయితే యిదే కడసారి కాదు (5:2, 4, 5; 8:20, 24, 25; 12:12; 15:4, 12, 13, 24లను చూడు). "నిరీక్షణ" అనేది *elpis* నుండి తర్జుమా చేయబడింది. ఇది "స్థిరముగా పౌలు యొక్క[7] పదమే ... క్రొత్త నిబంధనలోని మరియే యితర పుస్తకం కంటెను ఎక్కువ తరచుగా రోమా పత్రికలో కన్పిస్తుంది."[8] నిరీక్షణ విశ్వాసానికి దగ్గర సంబంధం కలిగియుంది (హెబ్రీయులకు 11:6 చూడు), అయితే ఆ రెండును ఒక్కటే కావు. పౌలు వ్రాసిన నిరీక్షణలో వాంఛ మరియు ఎదురు చూపు అనే రెండును జతచేయబడియున్నాయి; ఈ రెండును కలిసి నిరీక్షణ అవుతాయి.[9] ఒక మిలియన్ డాలర్లను నేను వాంఛించవచ్చు; నేను పొందడానికి దాన్ని ఎదురు చూడనందున, అది నిరీక్షణ కాదు. శిక్ష విధింపబడిన హంతకుడు చావు సూదిమందువలన చావడానికి అతడు ఎదురు చూడవచ్చు; కాని దాన్ని అతడు వాంఛించడు, గనుక అది నిరీక్షణ కాదు. క్రీస్తునందు మనకు నిరీక్షణ ఉంది: వాంఛ మరియు ఎదురు చూపు.

"నిరీక్షణకు విరోధంగా నిరీక్షించుటను" గూర్చి పౌలు మాట్లాడాడు: *భూ సంబంధమైన* దృష్టినుండి, కుమారుడు పుడతాడనే నిరీక్షణ అబ్రాహాముకు లేదు. అతడొక బిడ్డను కోరాడు, కాని, అతని "దేహము మృతతుల్యమైనదిగా" ఉండింది (రోమా 4:19). ఎదురు చూడడానికి భూ సంబంధమైన ఏ హేతువూ లేదు. కాకపోయినా, *పరలోక సంబంధమైన* దృష్టినుండి, అతని సంతానం అనేకులైయుంటారని దేవుడు తెలిపాడు, గనుక అబ్రాహాము బిడ్డ కావాలని *వాంఛించడం* మాత్రమే గాక, అతడు ఒకనిని ఎదురు చూచాడు. ఈ విధంగా "నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అతడు నిరీక్షణ కలిగి నమ్మెను" అని పౌలు చెప్పాడు (18 వచనం). "ప్రతిదీ నిరాశగా మారినప్పుడు, అబ్రాహాము ఏమైనా నమ్మాడు" అని Eugene Peterson అన్నాడు (MSG).

" 'నీ సంతానము ఈలాగు ఉండునని' చెప్పిన దానిని బట్టి [అబ్రాహాము] తాననేక జనములకు తండ్రియగునట్లు, నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అతడు నిరీక్షణ కలిగి నమ్మెను" (18 వచనం). "అనేక జనములకు తండ్రి" అని ఈ వచనంలో ఉన్నది ఆదికాండము 17:4, 5నుండి రాగా, కొటేషన్ మాత్రం ఆదికాండము 15:5నుండి

వచ్చింది. ఇక్కడ దేవుడు అబ్రాహాము సంతానము అసంఖ్యాకులై ఆకాశనక్షత్రములవలె ఉంటుందని సెలవిచ్చాడు. ఈ వాగ్దానాలు నెరవేర్చబడతాయని అబ్రాహాము నమ్మాడు – అలా అయ్యే ఏ మార్గము లేనట్టు కన్పించినా నమ్మాడు.

లోక జనులకు, ఈలాటి విశ్వాసము తార్కిక విరుద్ధము, హేతు విరుద్ధము. "అది వాస్తవపు తాకుడు లేనిదనియు," "వాస్తవాలను ఎదుర్కోలేని దాని ఫలితమనియు" వారు ఉద్ఘాటిస్తారు. అలాటిది అబ్రాహాము విషయంలో నిజము కాదని తరువాత వచనం నమ్మిస్తుంది: "మరియు అతడు విశ్వాసమునందు బలహీనుడు కాక,[10] రమారమి నూరేండ్ల వయస్సుగలవాడైయుండి, అప్పటికి తన శరీరము మృతతుల్యమైనట్టును, శారాగర్భమును మృతతుల్యమైనట్టును ఆలోచించెను గాని" (4:19). ఈ వచనాన్ని పరీక్షించడంలో, ఉన్న కష్టాన్ని మనం ఎరుగవలసియుంటుంది:

> "తన శరీరము మృతతుల్యమైనట్టును ఆలోచించెను" లేదా "తన సొంత శరీరము అప్పుడు మృతమైనదిగాను" అని చదవాలా అనేదాని విషయంలో మూలవాక్యపు అనిశ్చయత ఉంది (KJV). ఒకదానినొకటి వ్యతిరేకించే ఈ రెండు రీడింగ్స్‌ను మంచిగా ధృవీకరించబడ్డాయి. ఒక సందర్భంలో, మృతమైనట్టుగా అబ్రాహాము తన దేహాన్ని గూర్చి తలంచలేదు, ఎందుకంటే దేవుడు దానిద్వారా తన మార్గాన్ని నెరవేర్చుకుంటాడని అతడు తలంచాడు. మరోదానిలో, తన శరీరము శక్తిహీనమైయుండినట్టు తలంచినా, దేవుడు తన చిత్తాన్ని జరిగిస్తాడని నమ్మాడు.[11]

ఈ వచనాన్ని ఎవరు ఏ విధంగా తీసికొన్నా, 99 ఏండ్ల ప్రాయముగలవాడై ఉన్నప్పుడు, కుమారుని పొందబోతాడని దేవుడు చెప్పినప్పుడు (ఆదికాండము 17:1, 16), బిడ్డలను కనడానికి సంబంధించి తన దేహము "మృతతుల్యమైనదన్న వాస్తవాన్ని" అతడు అలక్ష్యం చేయలేదు [*nekroo* అనే రూపం] (హెబ్రీయులకు 11:12తో పోల్చు). శారా గర్భం మృతతుల్యమైనట్టు (*nekroo* లాంటిది) ఆలోచించక మానలేదు. "ఇప్పుడు" అనే మాటను గుర్తించు. శారా గర్భము ఎప్పుడును "చచ్చియే" ఉంది. అబ్రాహాము దేహము "యిప్పుడు" మృతతుల్యమైయుంది. గత దినాల్లో, పిల్లలను కనే విషయంలో అతని దేహం "మృతతుల్యం" కాదు (ఆదికాండము 16:4ఎ), అయితే అది యిప్పుడు మృతతుల్యమయ్యింది.[12]

అబ్రాహాము "వాస్తవాలవైపు" తేరి చూచాడు: అతడును, శారాయు శారీరకంగా బిడ్డలను పొందలేని పరిస్థితిలో నిలిచియున్నారు. అతడు "వాస్తవాన్ని" ఎదుర్కొన్నాడు: సంతానం పొందడానికి భూసంబంధంగా మార్గం లేదు. కానప్పటికిని, అతడు శారాయు కుమారుని కనబోతారనియు, మరియు అతని సంతానము ఆకాశ నక్షత్రములవలె ఉండబోతారనియు అతడు నమ్మాడు. ఎందువలన? ఎందుకంటె, భౌతిక వాస్తవాలే సమస్త వాస్తవాలు కావని; నిజంగా, లభ్యమయ్యే వాస్తవాలలో అవి అంత ప్రాముఖ్యమైన వనియు అతడు గ్రహించాడు. పైగా, భూసంబంధమైన వాస్తవాన్ని రద్దుచేసే వాస్తవం ఒకటి ఉందని, అది దేవుని నిజమని అతడు గ్రహించాడు. అబ్రాహాము భౌతికమైన వాస్తవాలను అలక్ష్యం చేయలేదు, కాని వాటిచేత అతడు పరిమితి చేయబడడానికిగాని, భయపెట్టబడడానికి గాని అతడు సమ్మతించలేదు. అతడు సర్వశక్తుడగు దేవునియందు,

ఏమి చేయుదునని చెప్పాడో దాని జరిగించగల దేవునియందు అతడు నమ్మికయుంచాడు (రోమా 4:17; ఆదికాండము 17:1; లూకా 1:37లను చూడు).

అబ్రాహాము విశ్వాసము యొక్క అడుగుజాడలయందు మనము నడచినట్టయితే, మనం కేవలం మన చుట్టునున్నవాటిని చూడడం మాత్రమే గాక, మనకు పైన – దేవుని కూడా చూడవలసియుంటుంది. మనం జీవిత సమస్యలను అలక్ష్యం చేయకూడదు, కాని వాటిచేత జయింపబడడానికి నిరాకరించాలి. మహా శక్తిమంతుడగు దేవుడు, ప్రేమించు తండ్రి మనకున్నాడు. "[దేవునికి] అసాధ్యమైనదేదియు లేదు" అని యిర్మీయా అన్నాడు (యిర్మీయా 32:17సి). "దేవుడు చెప్పిన యే మాటయైనను నిరర్థకము కానేరదని" దూత మరియకు తెలిపాడు (లూకా 1:37). "వెలి చూపుతో కాక విశ్వాసంతో జీవించ" మనం నేర్చుకొనవలసియుంటుంది (2 కొరింథీయులకు 5:7).

**దేవుని వాగ్దానములయందు విశ్వాసం (20, 21 వచనాలు)**

అబ్రాహాము దేవుని శక్తియందు నమ్మికయుంచడం మాత్రమే గాక; దేవుని వాగ్దానములయందును అతడు నమ్మికయుంచాడు: "అవిశ్వాసమువలన దేవుని వాగ్దానమును గూర్చి సందేహింపక" (రోమా 4:20ఎ). "దేవుని వాగ్దానమేమంటే," అబ్రాహామును అతని సంతతివారును "లోకమునకు వారసులగుదురనేది" (13 వచనం). ఒక "కలిసికట్టు ఏర్పాటులోని" వాగ్దానం, అందులో అబ్రాహాముకు కుమారుడు కలుగుతాడని, అనేకమంది సంతానం కలుగుతారనేవి కూడ చేర్చబడ్డాయి. ఆ వాగ్దానం నెరవేర్చబడడం అసాధ్యమన్నట్టు కన్పించినా, మన పితరుడు "అవిశ్వాసమువలన చంచలుడు కాలేదు." "చంచలుడు" అనేది *diakrino* నుండి తర్జుమా చేయబడింది. "సందేహించు," "వెనుకాడు" అని దానికి అర్థం.[13]

"అవిశ్వాసమువలన సందేహింపక, అబ్రాహాము విశ్వాసమువలన బలమునొందెను" (20బి వచనం). "బలముపొందెను" అనేది *endunamoo* నుండి తర్జుమా చేయబడింది (*en* ["లో"] + *dunamis* ["power"]).[14] ఈ వచనంలో *endunamoo* కర్మర్థక వాచకములో ఉంది,[15] "బలము పొందెను" లేక "బలపరచబడెను" అని తర్జుమా చేయబడింది (NIV; NKJV చూడు). "విశ్వాసమందు" అనేది *te* ("the") *pistei* ("విశ్వాసము") చతుర్థీ విభక్తిలో ఉంది.[16] దీనికి విభక్త్యర్థకమైన అవ్యయము లేదు. NASB లాటి ప్రమాణపు తర్జుమాలు "లో" అనే పదాన్ని ఉపయోగించాయి. అయితే కొన్ని "ద్వారా" లేక "వలన" అనే పదాలు ఉపయోగించాయి. " 'అతడు విశ్వాసమందు బలపరచబడెను' (అతని బలముగా వృద్ధి నొందినది), లేక, 'అతడు విశ్వాసము ద్వారా బలముపొందెను' "[17] అని గ్రీకును అర్థం చేసికోవచ్చు. ఎట్లయినా, యెహోవాయందును, ఆయన వాగ్దానములందును, అతని నమ్మికయందును అబ్రాహాము బలముగా వృద్ధిపొందాడు. భౌతికమైన వ్యాయామం దేహాన్ని బలపరచినట్టే, ఒకని విశ్వాసాన్ని "అభ్యాసం" చేసికొంటే, (దానిమీద ఆధారపడి, దానిపై క్రియ చేసినందున) అది విశ్వాసాన్ని బలపరచుతుంది.

అబ్రాహాము "దేవుని మహిమపరచి [*doxa*] ... విశ్వసించి విశ్వాసమువలన

బలముపొందెను" (21 వచనం). "దేవుని మహిమపరచి" అంటే, ఆయనకు చెందవలసిన మహిమను యెహోవాకు ఆరోపించి. అధ్యాయం 1లో, "వారు దేవునినెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు" అని పౌలు వర్ణించాడు (రోమా 1:21ఎ). అబ్రాహాము ఆలాటి కృతజ్ఞత లేనివాడు కాదు; అతడు దేవుని ఘనపరచాడు. ఈ విషయంలో మనం అబ్రాహాము అడుగుజాడలను వెంబడించాలి. "ఆయనకు ఇప్పుడును యుగాంత దినమువరకును మహిమ కలుగును గాక. ఆమేన్" (2 పేతురు 3:18బి; నొక్కి చెప్పింది నాది).

అది మనలను 21వ వచనానికి తోడుకొని వస్తుంది, ఇది అబ్రాహాము విశ్వాసము యొక్క సంగ్రహమైయుంది, సంపూర్ణ నమ్మికకు యిది సంగ్రహ ప్రతిపాదనయైయుంది: "ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి," "రూఢిగా విశ్వసించి" అనేది *plerophoreo* నుండి తర్జుమా చేయబడింది (*pleos* ["సంపూర్ణంగా"] + *phoreo* ["సహించుటకు"]).[18] ఈ వచనంలో *plerophoreo* "నిశ్చయతను సాధించి" అనేదాన్ని సూచిస్తుంది.[19]

దేవుడు దేన్ని వాగ్దానం చేశాడో దాన్ని "నెరవేర్చుటకు" సమర్థుడు అని అబ్రాహాము నమ్మాడు. ఒకసారి నేను నెరవేర్చలేని వాగ్దానం చేశాను. నేను వాగ్దానం చేసినప్పుడు నెరవేర్చాలనే నిశ్చయతతోనే చేశాను. దాన్ని నెరవేర్చడానికి బహుగా ప్రయాసపడ్డాను. ఏదియెలాగున్నా, చివరికి, నేను దాన్ని నెరవేర్చలేకపోయాను. మన దేవుడు ఆలాటివాడు కాదు. ఆయన వాగ్దానం చేసినప్పుడు, ఆయన దాన్ని *నెరవేర్చగలడు*. పాత క్రొత్త నిబంధనలలో ఉన్న ఒక చర్చనీయాంశమేమంటే, "దేవుడు సమర్థుడు" అనేది (దానియేలు 3:17; రోమా 11:23; 14:4; 2 కొరింథీయులకు 9:8; హెబ్రీయులకు 7:25 చూడు). "సమర్థుడు" అనేది *dunatos* నుండి వచ్చింది. *Dunamis* అనే పదం కుటుంబంనుండి వచ్చింది, "శక్తి" అనే పదం. మన దేవుడు సర్వశక్తుడు. "వాగ్దానం చేసిన దానిని దేవుడు నెరవేర్చ సమర్థుడని అబ్రాహాము సంపూర్ణ నిశ్చయతగలవాడని" TEV అంటుంది.

వాగ్దానం చేసిన దానిని దేవుడు నెరవేర్చగలడని మాత్రమే *గాక* నెరవేర్చుతాడు అని కూడ అబ్రాహాము నమ్మాడు. దేవుడు నమ్మదగినవాడని అతడు నమ్మాడు (ద్వితీయోపదేశకాండము 7:9; 1 కొరింథీయులకు 1:9). దేవుడు చేయలేని ఒక కార్యమేమంటే, ఆయన అబద్ధమాడజాలడు (తీతు 1:2; హెబ్రీయులకు 6:18 చూడు). ఎల్లవేళలా నరులు తమ మాటలను నిలబెట్టుకోరు, అయితే దేవుడు మాత్రం నిలబెట్టు కుంటాడు. ఆయన ఏమి వాగ్దానం చేస్తాడో, అదే ఆయన చేస్తాడు!

దేవుడు తన వాగ్దానాన్ని నెరవేర్చుతాడని నమ్మికయుంచడం అబ్రాహాముకు అంత సులభ కార్యమా? కుమారుడు లేకుండ సంవత్సరం వెంట సంవత్సరం జరుగుతుండగా ఎంత నిరాశా జనకంగా పరిస్థితి (అప్పుడు అతడు పిలువబడినట్టు) అబ్రాముకు ఉండియుండిందో Donald Barnhouse ఈ క్రింద చిత్రించాడు.

> ధనికులైన వర్తకుల ఒంటెలు ఆ దేశంలోనికి వచ్చినప్పుడు, వారు అబ్రాము బావి వద్ద ఆగారు. ప్రయాణికులకు భోజనం అమ్మబడింది. సాయంత్రపు వేళ ఆ వర్తకులు అబ్రాము గుడారమునొద్దకు వచ్చి వారి మర్యాదలు చెల్లించేవారు. ప్రశ్నలు ఒక క్రమమైన విధానంలో జరిగిపోయాయి. మీరెవరు? నీ వయస్సు ఎంత? ఎంత కాలంగా మీరు

> యిక్కడ ఉంటున్నారు? వర్తకుడు తన్ను తాను పరిచయం చేసికొన్న తరువాత, అబ్రాము తన పేరు చెప్పుకోవలసియుంటుంది: అబ్రాము, అనేకులకు తండ్రి. అది వందలు వేలసార్లు జరిగియుండేదే. మరియు ప్రతిసారి ముందటికంటె మరి ఎక్కువగా మనస్సును నొప్పించుతుండేది. "ఓ, అనేకులకు తండ్రీ! అభినందనలు! నీ కుమారులెందరు?" జవాబు అబ్రామును బహుగా క్రుంగదీసేది: "ఎవరూ లేరు." "అనేకులకు తండ్రి" కాని ఎవరికే తండ్రి కాదు. అతడు పితరుడు; అతని మాటయే చట్టం; అతనికి పశువుల మందలుండేయి, అనేకమంది పనివారు ఉండేవారు, అయితే – అతనికి పిల్లలు లేరు, మరియు అతని పేరు "అనేకులకు తండ్రి."[20]

ఏది కాకపోయినా, "ఆయన [దేవుడు] వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా" అబ్రాహాము విశ్వసించాడు (రోమా 4:21).

"దేవుడు ఏమి వాగ్దానం చేశాడో దాన్ని నెరవేర్చడానికి ఆయన సమర్థుడని" అబ్రాహాము పూర్ణంగా అభయమియ్యబడ్డాడని నేను ఒకవేళ సూచించవలసియుండవచ్చు. అబ్రాహాము విశ్వాసము తాను ఊహించిన ఊహమీదనో లేక కన్న కలమీదనో ఆధారపడింది కాదు; దేవుడు ఏమి చెప్పాడో దానిమీద అది స్థిరంగా నాటబడింది. "కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" అని అధ్యాయం 10 అంటుంది (17 వచనం; యోహాను 17:20బి చూడు). మన విశ్వాసం నేడు దేవుని మీద కేంద్రీకరింపబడింది మాత్రమే కాదు; అది బైబిలు మీద కూడా ఆధారపడియుండాలి.

ఈ సమయానికి, "అబ్రాహాము విశ్వాసం వంటి విశ్వాసం బలీయమైన విశ్వాసం అటు యిటు కొట్టబడని విశ్వాసం, ఎన్నడూ సందేహించని గట్టి విశ్వాసం, సంకోచించని సుఖ దుఃఖములచేత వికల్పము పొందని విశ్వాసం నాకుంటే బాగుండునని" నీవు తలంచుతూ ఉండవచ్చు![21] అబ్రాహాము విశ్వాసము పరిపూర్ణమైనదనే భావాన్ని నేను నిలుప కోరడంలేదు. అబ్రాహాము విశ్వాసం పరిపూర్ణమైనది గనుక నీ విశ్వాసం కూడ పరిపూర్ణమైనదే అయ్యుండాలని నీవు తలంచితే, అసాధ్యమైన ప్రమాణాన్ని నీకొరకు నీవు పెట్టుకున్నట్టు అవుతుంది. నీవు అలా చేస్తే, నిరాశ నిస్పృహ తప్ప నీవు ఎదురు చూడ గలిగిందేమీ ఉండదు.

లేదు, అబ్రాహాము విశ్వాసము పరిపూర్ణమైనది కాదు. అంటే అతడు పరిపూర్ణుడు కాదు, అతని విశ్వాసము పరిపూర్ణమైనది కాదు. ఆదికాండము 15లో, తనకు పిల్లలు లేనందున, అతని సేవకుడు తనకు వారసుడైయుంటాడని అతడు దేవునికి విన్నవించుకున్నాడు (2, 3 వచనాలు). ఆదికాండము 17లో, శారా కుమారుని కంటుందని దేవుడు చెప్పినమీదట (15, 16 వచనాలు), అబ్రాహాము సాగిలపడి నవ్వి, "నూరేండ్లవానికి సంతానము కలుగునా? తొంబది ఏండ్ల శారా కనునా? అని మనస్సులో అనుకొనెను" (17 వచనం). గనుక ఇష్మాయేలు నీ సన్నిధిని బ్రదుక ననుగ్రహించుమని విన్నవించుకొంటూ అతడు దేవుని ఒప్పింపజూచాడు (18 వచనం). వాస్తవంగా, మాసాలు సంవత్సరాలుగా, సంవత్సరాలు దశాబ్దాలుగా తిరిగిపోతూ ఉండగా, తాను "అనేక జనములకు తండ్రి ఔతాడనే" వాగ్దానంతో అబ్రాహాము పెనుగులాడుతునే ఉండిపోయాడు.

అలాటప్పుడు, అబ్రాహాము "అవిశ్వాసమువలన ... సందేహింపక దేవుని

మహిమపరచి, ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించినట్టు" పౌలు ఎందుకు చెప్పాడు (రోమా 4:20, 21)? ఈ ప్రశ్నకు జవాబు చెప్పే ఒకే విధానం వాగ్దానం ఎలా నెరవేర్చబడుతుంది అనే వాగ్దానంతోనే అబ్రాహాము ఎక్కువగా పెనుగులాడలేదు. నేను దీనికి ఒక సమాంతరాన్ని ప్రయత్నిస్తాను. "[దేవుని] ప్రేమించువారికి ... మేలుకలుగుటకు సమస్తమును సమకూడి జరుగుతున్నవని ఎరుగుదుము" అని అధ్యాయం 8లో ఉంది (28ఎ వచనం). మనలను ముంచివేయడానికి (కబళించడానికి) జీవితం భయపెట్టితే, ఆ వాగ్దానాన్ని దేవుడు ఎలా నెరవేర్చుతారని మనం ఆశ్చర్యపోవచ్చు. ఏదియెలాగున్నా, ఆయన వాగ్దానాలను స్థిరముగా హత్తుకొని, ప్రభువునకు నమ్మకంగా నిలిచిపోయినట్టయితే, ఆయన వాగ్దానాలను "సందేహింప" లేదని చెప్పవచ్చు.

అబ్రాహాము తన విశ్వాసంతో పెనుగులాడుతూ ఉండవచ్చు, విశ్వాసపు నాణ్యత క్షీణించవచ్చు, క్షణిక సందేహాలను అనుభవించుతూ ఉండవచ్చు – అయితే అతడు దృష్టిని ఎన్నడూ దేవుని మీదనుండి తొలిగించుకోలేదు. అబ్రాహాము యొక్క విశ్వాస పరిమాణముగాని, నాణ్యతగాని అతని విశ్వాసపు గురియంత ప్రాముఖ్యమైనవి కావు. అబ్రాహాము విశ్వాసము యొక్క అడుగుజాడలను నీవు వెంబడించుచుండగా, నీకు ప్రశ్నలు అప్పుడప్పుడు సందేహాలు రావచ్చు. అలా సంభవించినప్పుడు ప్రార్థనలో కొనసాగు, ఆయన వాక్యాన్ని పఠించుతూ ఉండు, దేవుని చిత్తాన్ని జరిగించడంలో నిలకడగా ఉండు. అబ్రాహామువలె దేవునికి సన్నిహితంగా ఉండు [అలా చేయడంవలన] "విశ్వాసమందు నీవు కూడ బలమునొందుతావు" (రోమా 4:20).

ఆదికాండము 15:6నుండి అబ్రాహాము జీవితపు సర్వేని ముగించుతూ మరోసారి పౌలు కోట్ చేస్తున్నాడు: "అందుచేత అది [అబ్రాహాము విశ్వాసము] అతనికి నీతిగా ఎంచబడెను" [*logizomai*] (రోమా 4:22). అతని విశ్వాసము పరిపూర్ణమైనది కాదు, అయినా అది యింకను విశ్వాసమయ్యే ఉంది. ఆ విశ్వాసమును బట్టి, అబ్రాహామును దేవుడు నీతిమంతుడుగా ఎంచాడు.

## అబ్రాహాము అనుచరులు (4:23-25)

అప్పుడు పౌలు తన పాఠకులకును – మనకును వర్తింపజేశాడు. అందుచేత "అది అతనికి ఎంచబడెనని [*logizomai*] అతని నిమిత్తము మాత్రమే కాదుగాని ... మన నిమిత్తము కూడ వ్రాయబడెను" (23, 24 వచనాలు). ఆదికాండము 15:6 "[అబ్రాహాము] కొరకు జ్ఞాపకార్థముగా మాత్రము కాదు, మనుష్యుల జ్ఞాపకాలలో సహితం అతడు జీవించేలా వ్రాయబడింది."[22] ఈ మాటలను దేవుడు మోషేచేత రికార్డు చేయించాడు ఎందుకంటే, మోషే దినాల్లోని మనుష్యులు ఏదో ఒకటి నేర్చుకొనడానికి – వాటినుండి జనులు యింకను నేర్చుకోవాలని దేవుడు కోరుతున్నట్టు పౌలు చెప్పాడు. చరిత్రను తిరిగి చెప్పడంలో పౌలుకు అంత ఆసక్తి లేదు. కాని హృదయాలను, జీవితాలను మార్చాలని అతనికి గాఢమైన వాంఛ ఉంది.

ఆదికాండము 15:6 మనకొరకును వ్రాయబడింది, "మన విశ్వాసము మనకు

నీతిగా ఎంచబడుతుంది [*logizomai*]" (4:24ఎ, బి). అబ్రాహాము విశ్వాసమువలె మన విశ్వాసము కూడ మనకు నీతిగా ఎంచబడుతుంది ఎందుకంటె మన యిరువురము కృప/విశ్వాస నియమం క్రింద ఉన్నాం. 22, 24 వచనాల్లో *logizomai* అని మూడు మడుపుల ప్రయోగం "దేవుని విస్మయమైన 'లెక్కించు ఏర్పాటును' " జ్ఞాపకం చేస్తుంది. "ఎవరి ఖాతాకు అది నిశ్చయముగా జమచేయబడుతుందో ఆ మనకొరకు కూడ ఆ మాటలు వ్రాయబడ్డాయి" అన్నట్టు CJBలో ఉంది (23, 24ఎ వచనాలు). "మన ఖాతాను సమం చేయడానికి" క్రీస్తు మృతిపొందినట్లు AB 25వ వచనం సూచిస్తుంది. దేవుడు "జమా ఖర్చులను" ఎలా వ్రాస్తాడో దానికి సంబంధించి రోమా పత్రికలోని చివరి వచనాల్లో యిది యొకటి, అయితే పత్రిక యొక్క మిగిలినదానికి యిది ఒక పాయింటును సూచిస్తుంది.

**దేవునియందలి విశ్వాసం ...**

అబ్రాహాము ఏమి నమ్మాడో దాన్ని గూర్చి పౌలు మాట్లాడాడు. నీవు నేను ఏమి నమ్మాలో అనే సంగ్రహంతో ఈ చర్చను అతడిప్పుడు ముగిస్తున్నాడు. అబ్రాహాము ఏమి నమ్మాడో మనమేమి నమ్ముతున్నామో అనేదానికి గుప్తమైన పోలిక యిక్కడ ఉంది.

ఆదికాండము 15:6 మనకొరకును వ్రాయబడిందని చెప్పినమీదట, తాను ఎవరిని గూర్చి మాట్లాడుతున్నాడో పౌలు ప్రత్యేకించి చెప్పాడు: "మన ప్రభువైన యేసును మృతులలోనుండి లేపినవానియందు విశ్వాసముంచిన ... మన నిమిత్తము కూడ వ్రాయబడెను" (24సి వచనం). "మృతులను సజీవులనుగా చేయు" దేవునియందు అబ్రాహాము విశ్వాసముంచాడు (17 వచనం), మరియు మనకు అదే రకమైన విశ్వాసం అవసరమైయుంది. ఈ అధ్యాయంలో ముందుగా క్రీస్తుకు పరోక్షమైన రెఫరెన్సు చేయబడింది. అయితే ఈ సందర్భంలో "యేసు" అనే పేరు కన్పించేది యిదే మొదటిసారి.

క్రీస్తుయేసువారి పునరుత్థానము మన విశ్వాసానికి కేంద్రమైయుంది. 1వ అధ్యాయంలో "ఆయన మృతులలోనుండి లేపబడినందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుడుగా ప్రభావముతో నిరూపింపబడెనని" పౌలు తెలిపాడు (4ఎ వచనం). రక్షింపబడడానికి గాను "[యేసును] దేవుడు మృతులలోనుండి లేపినట్టు హృదయంలో విశ్వసించాలని" అధ్యాయం 10లో అతడన్నాడు (9 వచనం). పునరుత్థానం లేకుండ మనకు "సజీవమైన నిరీక్షణ" ఉండదు (1 పేతురు 1:3) మరియు మన విశ్వాసము "వ్యర్థమే" (1 కొరింథీయులకు 15:17).

అప్పుడు, "ఆయన మన అపరాధముల[23] నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను" అని ప్రభువైన యేసునుగూర్చి పౌలు చెప్పాడు (25 వచనం).[24] యేసువారు "అప్పగింపబడినట్టు" పౌలు చెప్పినప్పుడు, ఆయన సిలువ వేయబడునట్టు తన శత్రువులకు "అప్పగింపబడ్డాడని" గ్రాహ్యమౌతుంది. ఇందువలన, "ఆయన మరణమునకు అప్పగింపబడి" అని NIV అంది.

"అప్పగింపబడెను" అనేది *paradidomi*నుండి తర్జుమా చేయబడింది (*para* ["ప్రక్కన"] + *didomi* ["యిచ్చుట"]). యేసువారి శత్రువులు ఆయనను అప్పగించిన

సందర్భంలో ఈ పదం ఉపయోగింపబడింది, కాని 25వ వచనం యేసువారి శత్రువులను సూచించదు. మన అపరాధముల నిమిత్తము ఆయన "అప్పగింపబడినట్టు" గమనించు. క్రీస్తు శత్రువులకు "మన అపరాధములయందు" ఏలాటి అభిలాషయు లేదు; తాము ద్వేషించిన ఆయనను తమకు అడ్డం లేకుండా ఎత్తివేయాలనేదే వారి అక్కర. మన పాపములకు "ప్రాయశ్చిత్తముగా" ఉండునట్లు దేవుడు క్రీస్తును "అప్పగించినట్టు" వచనం 25 మాట్లాడుతుంది (3:25). "దేవుడు తన సొంత కుమారుని ... మన అందరి కొరకు ... అప్పగించినట్టు" అధ్యాయం 8లో ఉంది (32ఎ వచనం).

25వ వచనంలోని కొన్ని లక్షణాలు వ్యాఖ్యానకర్తలను దిగ్భ్రమపరిచాయి. వాటిలో ఒకటి *dia* (NASBలో "ను బట్టి" అని తర్జుమా చేయబడింది) అనేది ఒకటి మరోసారి చెప్పబడింది: "ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడు నిమిత్తము లేపబడెను." రెండు ప్రతిపాదనలు సమాంతరంగా ఉండాలని పౌలు తేటగా కోరినట్టున్నాడు. ఇందులో సమస్య ఏమంటే, "అపరాధములు," "నీతిమంతులముగా తీర్చబడడమనే" రెండును ఒకే వర్గానికి చెందినవి కావు; అవి [ఒకదానికొకటి] వ్యతిరేకమైనవి. ఆ ప్రతిపాదన యొక్క ప్రతి భాగంలోని ఆలోచనను పూరించాలని పౌలు తన పాఠకులను కోరినట్టున్నాడు: క్రీస్తు మరణానికి అప్పగించబడ్డారు "ఎందుకంటె" మన అపరాధముల దోషాన్ని తొలిగించడానికి, ఆయన మృతులలోనుండి లేపబడ్డాడు "ఎందుకంటె" మనం నీతిమంతులముగా తీర్చబడడానికి ఆలాటిది అవసరం.

వచనం 25 చివరి భాగంలోని పద ప్రయోగాలు ముందుకు వివరణను కోరుతున్నాయి: "మనము నీతిమంతులముగా తీర్చబడడానికి ఆయన లేపబడ్డారు." మనం నీతిమంతులముగా తీర్చబడడానికి, ఒక చట్టంగా క్రీస్తు మరణించినట్టు పౌలు తెలిపాడు. 5:9లో ఆయన "రక్తమువలన మనము నీతిమంతులముగా తీర్చబడినట్టు" అతడు చెప్పాడు (3:24, 25 చూడు). ఏదియెలాగున్నా, మనం నీతిమంతులుగా తీర్చబడుటకు క్రీస్తు "లేపబడెను" అని అతడు అన్నాడు. ఒక విధంగా, "యేసువారి పునరుత్థానం" మనం నీతిమంతులముగా తీర్చబడుటకే, అంటే, ఆయన పునరుత్థానాన్ని బట్టి, యేసువారి మరణం దేవుని ఉగ్రతను సంతుష్టిపరచినట్టు మనం నిశ్చయం కలిగియుండవచ్చు. ఆ ప్రయోగంలో యింకను చేర్చబడిన ప్రాముఖ్యత ఉండవచ్చు.

క్రీస్తువారు మన ప్రధాన యాజకుడుగా సూచించే హెబ్రీ పత్రికకు మన దృష్టిని కొందరు రచయితలు[25] మళ్ళించుతారు (2:17; 3:1; 4:14, 15). పాత నిబంధనలోని ప్రధాన యాజకునికిని, క్రీస్తువారికిని మధ్యగల సమాంతరాన్ని హెబ్రీ 9 గీస్తుంది. పాత నిబంధన ప్రధాన యాజకుడు జంతువుల రక్తంతో గుడారము (లేక దేవాలయము)లోనికి సంవత్సరానికి ఒక్కసారి ప్రవేశిస్తాడు. దేవుని సింహాసనానికి ప్రాతినిధ్యమిచ్చే కరుణాపీఠం మీద (మందసపు మూతమీద) ఆ రక్తాన్ని అతడు చిలకరిస్తాడు (ప్రోక్షిస్తాడు). ఇది ప్రజల పాపాలకు ప్రాయశ్చిత్తం చేయడానికి జరిగించే పని. మన ప్రధాన యాజకుడుగా, యేసు అతిపరిశుద్ధ స్థలమైన పరలోకములోనికే ప్రవేశించాడు (హెబ్రీయులకు 9:24 చూడు). జంతువుల రక్తాన్ని కొనిపోడానికి బదులుగా, ఆయన దేవుని సింహాసనం ఎదుట తన సొంత రక్తాన్నే ప్రతిష్ఠించారు. మన పాపములకు ప్రాయశ్చిత్తం జరిగించడానికి

– సంవత్సరానికి ఒక్కసారి కాదు, ఒక్కసారే ఆయన ఈ కార్యాన్ని చేశారు. ప్రధాన యాజకుని బాధ్యతలను నిర్వహించడానికి, యేసువారు మృతులలోనుండి లేపబడి తన తండ్రియొద్దకు ఆరోహణం కావలసిన అవసరముంది. Charles Hodge యిలా రాశాడు, "మన పక్షమైన ఆయన సంతృప్తికి అంగీకారంగాను రుజువుగాను మరియు ఆయన బలియొక్క ఉపకారాలు వర్తించేలా పొందడానికి గాను క్రీస్తువారి పునరుత్థానం తప్పక అవసరమైయుంది, మనం నీతిమంతులముగా తీర్చబడడానికి కూడ."[26]

క్రీస్తు "మన అతిక్రమముల నిమిత్తము" అప్పగింపబడి "మనం నీతిమంతులముగా తీర్చబడు నిమిత్తము" లేపబడెను అని పౌలు చెప్పినప్పుడు, మనం నీతిమంతులముగా తీర్చబడడంలో క్రీస్తు మరణానికి గాని, మన అతిక్రమములు క్షమించబడడంలో ఆయన పునరుత్థానానికి గాని ఏ సంబంధం లేదని గుప్తం చేయడానికి పౌలు ఉద్దేశించలేదు. అయితే, మన రక్షణలో ఆ రెండును ప్రధానమైన పాత్రలు వహిస్తాయి. సిలువ మరణము పునరుత్థానము అనే రెండింటిని పౌలు కలిపి కట్టాడు. "రక్షణ అనే తలుపు ఆ రెండింటి మీద తిరుగుతుంది" అని R. C. Bell రాశాడు.[27]

### ... కాని యేసునందు కాదా?

అబ్రాహాము అడుగుజాడలను వెంటాడడం అనే మన చర్చను ముగించివేయక ముందు, మరో విషయాన్ని మనం డీల్ చేయవలసియుంది. దేవునిచేత అంగీకరింప బడడానికి క్రీస్తునందు విశ్వసించే అవసరత లేదని "రుజువు" చేయడానికి కొందరు రోమా 4ను వాడారు.[28] వారు ఏమంటారంటే, అబ్రాహాము "దేవుని నమ్మెను, అది అతనికి నీతిగా ఎంచబడెను" (3 వచనం; నొక్కి చెప్పింది నాది; 17 వచనం చూడు). మనకు "అబ్రాహాము విశ్వాసం" కావాలి (16 వచనం). పైగా, ఈ అధ్యాయం మన విశ్వాసాన్ని గూర్చి మాట్లాడినప్పుడు, నొక్కి పలికింది *దేవునియందలి* విశ్వాసం (వచనాలు 5, 24). గనుక, దేవుని నమ్మినవారందరు – యూదులతో సహా – యేసునందు విశ్వాసముంచినా ఉంచకపోయినా రక్షింపబడతారు.

దీనికి భిన్నంగా, రోమా 3:26లో పౌలు స్పష్టంగా చెప్పిందేమంటే, దేవుడు "యేసునందు విశ్వాసము గలవానిని నీతిమంతుడుగా" తీర్చుతాడు అని. ఈలాటి లేఖన భాగాలు అసంఖ్యాకాలు. అయితే నా మాటలు "రుజువు మూల వాక్యమైన" రోమా 4కు పరిమితి చేస్తాను. మొదటిగా, తమ ప్రియుడైన అబ్రాహామును గూర్చి యూదులతో మాట్లాడుతుండగా, పౌలు వసతి యిచ్చెడి "విశ్వాసపు" భాషను ఉపయోగిస్తున్నాడని నేను సూచించవలసియుంది. పౌలు "దేవుని అరుదుగా మన విశ్వాసాస్పదంగా చేస్తాడు. ఇక్కడ క్రైస్తవ విశ్వాసము సాధ్యమైనంతవరకు అబ్రాహాము విశ్వాసంలా కనుపరచడానికి అతడు యిలా చేశాడు" అని Douglas J. Moo అభిప్రాయపడ్డాడు.[29]

రెండవది, దేవునియందలి మన విశ్వాసము ప్రస్తావించబడినా, ఆయన కుమారుని యందలి విశ్వాసము విడిచిపెట్టలేదు. "భక్తిహీనులను నీతిమంతులనుగా తీర్చగలవాని యందు" విశ్వాసముంచాలని 5వ వచనం అంటుంది. కాని నీతిమంతులుగా తీర్చబడడం అనేది క్రీస్తువారి మరణం ద్వారానే జరుగుతుంది (5:9). ఏలాటి దేవునియందు

విశ్వాసముంచాలో 24, 25 వచనాలలో మనం చదువుతాం, "మన ప్రభువైన యేసును మృతులలోనుండి లేపినవానియందు విశ్వాసముంచిన మనకును ఎంచబడునని మన నిమిత్తము కూడ వ్రాయబడెను. ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను."

మూడవది, యేసునుగూర్చి ప్రతి విషయం అబ్రాహాము యెరుగకపోయినా, తన "సంతానానికి" సంబంధించిన దేవుని వాగ్దానాన్ని అతడు నమ్మాడు (ఆదికాండము 22:18; గలతీయులకు 3:16). ఒక విధంగా, దేవుడు అబ్రాహాముకు సువార్తను ప్రకటించాడు (గలతీయులకు 3:8 చూడు), దేవుడు అతనికి బయలుపరచినదాన్ని అబ్రాహాము నమ్మాడు. ఇంతకు నా తీర్మానమేమంటే, సిలువకు ఈ వైపున నిలిచి యేసును గూర్చి దేవుడు బయలుపరచినదాన్ని నమ్మ నిరాకరించే ఎవరైనా సరే మహా గొప్ప విశ్వాస వృద్ధుడైన అబ్రాహాముతో అదే శ్వాసలో ప్రస్తావించబడడానికి పాత్రులు కారు!

> మన దినాల్లో, దేవుడు యేసుక్రీస్తునందు తన్నుతాను బయలుపరచుకున్నాడు. అబ్రాహాము నేడు జీవిస్తున్నట్టయితే, క్రీస్తునందు బయలుపరచబడినట్టుగా దేవునియందలి విశ్వాసానికి వేరుగా అతడు రక్షింపబడియుండేవాడు కాదు. క్రీస్తునందు బయలుపరచబడిన ప్రత్యేకమైన ఈ దేవునియందు నమ్మికయుంచిన ప్రజలు మాత్రమే రక్షణయను నిరీక్షణ కలిగియుంటారు.[30]

## ముగింపు

అబ్రాహాము విశ్వాసము ఆశ్చర్యకరమైనది. "చదవడానికి అతనికి బైబిలు లేదు; అతనికి కేవలం దేవుని వాగ్దానం మాత్రమే ఉంది. విశ్వాసిగా దాదాపు తానొక్కడే నిలిచియున్నాడు. చుట్టు విగ్రహారాధకులైన అవిశ్వాసులుండేవారు. వెనుకకు తిరిగి విశ్వాసపు దీర్ఘమైన రికార్డును అతడు చూడలేదు. వాస్తవంగా, ఆ చరిత్రను వ్రాయడానికి అతడు సహాయం చేస్తున్నాడు. అయినప్పటికి అబ్రాహాము దేవుని నమ్మాడు."[31] అబ్రాహాము విశ్వాసానికి "మాదిరియైన మనిషి," "తన దినములనుండి సమస్త విశ్వాసులకు నమూనా" అని R. C. Bell పిలిచాడు.[32]

రోమా 4లో బయలుపరచినట్టు అబ్రాహాము విశ్వాసాన్ని ఎలా సంగ్రహం చేయవచ్చు? దేవుడు ఏదైనా చెప్పితే, అబ్రాహాము దాన్ని నమ్మేవాడు. అది మానవ తార్కిక జ్ఞానానికి వ్యతిరేకంగా వెళ్లినా, అతడు నమ్మాడు. తన యింద్రియ సాక్ష్యంతో అది సంఘర్షించినా, అతడు నమ్మాడు. దేవుడు తన మాటను ఎలా నెరవేర్చబోతాడో అనే విషయంతో మాత్రం అతడు పెనుగులాడియుండవచ్చు, తన విశ్వాసాన్ని వదులుకొనడానికి అతడు నిరాకరించాడు. తన విశ్వాసంతో అతడు పట్టువీడకయున్నాడు, ఆ విశ్వాసం మీదనే తన జీవితాన్ని ఆధారం చేసికొన్నాడు. దేవుడు ఆ విశ్వాసంవైపు చూచి, "అది [అబ్రాహాముకు] నీతిగా ఎంచాడు" (4:3).

నేడు కొందరు యేసునందు విశ్వాసమున్నట్టు చెప్పుకొంటారు, కాని వారి విశ్వాసం అబ్రాహాము విశ్వాసము వంటిదైయుండదు. "గొప్ప బ్లాండిన్" అయిన Jean Francois Graveletను గూర్చిన కథ నాకు గుర్తుకొస్తుంది.

Blondin బిగించిన తాడుమీద నడువ ప్రఖ్యాతిగాంచిన ఫ్రాన్స్ దేశీయుడు. అతడు 19వ శతాబ్దపు తరువాత భాగంలో జీవించాడు. ఒకసారి గట్టి తాడును బిగించి దానిపై నయాగర జలపాతానికి అడ్డుగా నడిచిపోయాడు.

Blondin జలపాతం యొక్క అమెరికావైపుకు చేరుకున్నప్పుడు, వేలకొలదిమంది ఉత్సాహధ్వనులు చేశారు. "ఈ బిగించిన తాడుపై నేను తిరిగి వెళ్లబోతున్నాను, అయితే ఈసారి నేను నా భుజాలమీద ఒకని మోసికొనిపోతాను" మీరు నన్ను నమ్ముతారా? అని అడిగి అతడు ఆ జన సమూహాన్ని నిమ్మళింపజేశాడు.

"మేము నమ్ముతాం! మేము నమ్ముతాం!" అంటూ ఆ జన సమూహం పాడసాగారు. అయితే "ఆ మనిషి ఎవరు?" అని అడిగితే ఆ జనుల గుంపు నిశ్శబ్దమైపోయింది. ఎట్టకేలకు, ఒక మనిషి ముందుకు వచ్చి, Blondin భుజాలమీదికి ఎక్కి కెనడావైపుకు తను తీసికొనిపోనిచ్చాడు.

"మేము నమ్ముతాం!" అని వేలకొలది మంది చెప్పారు గాని తాను నమ్మినదానికి ఒక్కడు మాత్రమే తన జీవితాన్ని అప్పగించుకున్నాడు.[33]

అబ్రాహాము విశ్వాసము వట్టి మాటలతో వ్యక్తపరచబడలేదు. తాను నమ్మినదానికి అతడు తన జీవితాన్ని యిచ్చాడు. దేవుడు చెప్పినదాన్ని చేయడానికి తన్నుతాను అప్పగించుకున్నాడు. నీవు అబ్రాహాము విశ్వాసపు అడుగుజాడలను వెంబడిస్తుంటే, ప్రభువును ఆనందింపజేయడానికి నీవేమి చేయగలవో దానికి నీవు సమర్పించుకో. క్రీస్తునందు ఆయన బలియాగమునందు విశ్వాసముంచు (1:16). మారుమనస్సు ఒప్పుకోలులో నీ విశ్వాసాన్ని వ్యక్తపరచు (2:4; 10:9). బాప్తిస్మమందు క్రీస్తుతో ఏకమవ్వడానికి నీవు కోరుకుంటావు (6:3–6 చూడు). దేవుని బిడ్డగా, "నూతన జీవము పొంది" నడుచుకొనడానికి నీవు ప్రయాసపడతావు (6:4).

అబ్రాహాము విశ్వాసంలోవలె నీ విశ్వాసంలోను లోపాలుంటాయి, నీ విధేయత పరిపూర్ణతకు తక్కువగానే ఉంటుంది. అయినప్పటికి, నీ విశ్వాసము వైపు కూడా దేవుడు చూచి, దానిని నీకు నీతిగా ఎంచుతాడు (4:23, 24)!

సూచనలు

[1]ఈ మాటలు ప్రత్యేకించి యూదులకు ఉద్దేశింపబడ్డాయి, కాని సాధారణమైన వర్తింపు చేసికోవచ్చు. [2]జూన్ మూడవ ఆదివారమున "తండ్రుల దినం" అని అమెరికాలో తండ్రులను ఘనపరచుతారు. [3]"విశ్వాసం" అనగానేమి అనే సుపరిచితమైన వాక్య భాగం గల హెబ్రీ పత్రికను పౌలు వ్రాయలేదు అనే దానికి ఇది కారణమై ఉండొచ్చు. [4]Richard A. Batey, *The Letter of Paul to the Romans,* The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1969), 61. [5]The KJV has "quickens," an Old English word meaning "makes alive" ("జీవింపజేయు"). [6]విశ్వాసం "అల్పమైయుండవచ్చు" (మత్తయి 14:31; 16:8) లేదా "గొప్పదైయుండవచ్చు" (మత్తయి 8:10, 26), "మృతమైయుండవచ్చు" (యాకోబు 2:17, 26) లేక సజీవమైయుండవచ్చు. [7]"Pauline" అంటే "పౌలుకు సంబంధించిన" అని అర్థం. [8]Leon Morris, *The Epistle to the Romans* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 210. *Elpis* యొక్క రూపాలు క్రొత్త నిబంధనలో 53 సార్లు కన్పిస్తాయి; వీటిలో 36 సార్లు పౌలు రచనలో ఉంటాయి. [9]J. D. Thomas, *Romans,* The Living Word series (Austin, Tex.: Sweet Publishing Co., 1965), 37. [10]"బలహీనము" అనేది *astheneo* దేహసంబంధమైన బలహీనతను సూచిస్తుంది, కాని ఈ పదం ఏ బలహీనతకైనా ఉపయోగించవచ్చు. (Morris, 211, n. 84.)

[11]Ibid., 211. [12]కెతూరావలన అబ్రాహాముకు కుమారులున్నట్టు ఆదికాండము 25:1–6 అంటుంది. అప్పటికే

అబ్రాహాము బహు వృద్ధుడైయుంటే, పిల్లలు ఎలా కలిగారు? ఇస్సాకును పొందడానికి ప్రసాదించబడిన దేవుని దీవెనయే, తక్కిన పిల్లలను పొందడానికి అతనికి సామర్థ్యం కలిగించియుండవచ్చు. [13]*The Analytical Greek Lexicon* (London: Samuel Bagster & Sons, 1971), 92. [14]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 605. [15]*The Analytical Greek Lexicon*, 139. The "active voice" is used when the subject of the sentence is *acting* (doing something; for example, "he carried"). The "passive voice" is used when the subject is acted *upon* (having something done to him; for example, "he was carried"). [16]When a word is in the "dative case," it must have a preposition in front of it. If no preposition appears in the text, it must be supplied based on the context. [17]Morris, 212. [18]*The Analytical Greek Lexicon*, 328-29, 423-24. [19]G. Delling, *"plērophoréō,"* in Geoffrey W. Bromiley, *Theological Dictionary of the New Testament,* ed Gerhard kittel and Gerhard Friedrich, trans. Geoffrey W. Bromiley, abr. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 871. [20]Adapted from Donald Grey Barnhouse, *God's Remedy: Romans 3:21-4:25* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1954), 311-12. "అబ్రాముకు" రోమా 4లోని మన స్టడీలో ఉపయోగించిన దానికంటె కొంత వ్యత్యాసమైన అర్థాన్ని Barnhouse యిచ్చాడు.

[21]Adapted from Charles R. Swindoll, *Coming to Terms with Sin: A Study of Romans 1-5* (Anaheim, Calif.: Insight for Living, 1999), 74. [22]C. E. B. Cranfield, *Romans: A Shorter Commentary* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 96. [23]3:23 యొక్క మన చర్చలో "అపరాధము" అని తర్జుమా చేయబడిన ఒక పదాన్ని గూర్చి మనం పఠించాం. ఇక్కడ కొంచెం వ్యత్యాసమైన పదం ఉపయోగించబడింది: *paraptomia* (*pipto* ["పడిపోవుట"] *para*చేత హెచ్చు చేయబడింది). ఈ మాటకు "పడిపోవుట" అని అర్థం. [24]పౌలు దైవప్రేరేపితంవలన వ్రాసింది ప్రభువువారి ఆజ్ఞలే. ఎవరు ఏమనుకున్నా పట్టించుకోనవసరం లేదు. [25]ఉదాహరణకు, J. W. McGarvey and Philip Y. Pendleton, *Thessalonians, Corinthians, Galatians and Romans* (Cincinnati: Standard Publishing, n.d.), 330. [26]Charles Hodge, *Romans,* The Crossway Classic Commentaries (Wheaton, Ill.: Crossway Books, 1993), 125. [27]R. C. Bell, *Studies in Romans* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1957), 41. [28]"విద్యావిహీనులు అస్థిరులైనవారును" పౌలు ఉపదేశాలను "అపార్థం" చేయడానికి ఎంత దూరం వెళ్లతారో చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంటుంది (2 పేతురు 3:15, 16 చూడు). [29]Douglas J. Moo, *Romans,* The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 165. [30]Ibid., 167.

[31]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 1 (Wheaton, Ill.: Victor Books, 1989), 526. [32]Bell, 36-37. [33]Adapted from Harold T. Bryson, "Faith," *Illustrating Paul's Letters to the Romans,* comp. James F. Hightower (Nashville: Broadman Press, 1984), 31-32.